క్లుప్తంగా

పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా రమేశ్


రమేశ్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కమాన్‌పూర్: పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా గసిగంటి రమేశ్‌ను ఎన్నుకున్నారు. సోమవారం సిద్దిపల్లె ప్రభుత్వ పాఠశాలలో జిల్లా అధ్యక్షుడు కర్రు సురేశ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పీఆర్‌టీయూ మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా వేగోళం సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలిగా ఉమమహేశ్వరి, కార్యదర్శిగా మల్లేశ్ ఎన్నికయ్యారు.

చదువుల తల్లికి చేయూత

జ్యోతినగర్: చదువుల తల్లి కూనారపు సిరికి గంగపుత్ర సంఘం సభ్యులు రూ.25వేలు అందించి ఔదార్యం చాటుకున్నారు. ఎన్టీపీసీ రామగుండం జంగాలపల్లె ప్రాంతానికి చెందిన కూనారపు పోశం–వెంకటలక్ష్మి కుమార్తె సిరి ఇంటర్‌లో గోదావరిఖని ప్రభుత్వ కళాశాలలో టాపర్‌గా నిలిచింది. కాని కిడ్నీ సంబంధిత వ్యాధితో ఆమె ఇబ్బంది పడుతున్న వైనంపై సాక్షిలో గత నెల 31న అమ్మా బతకాలని ఉంది అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. జంగాలపల్లె గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘం సభ్యులు రూ.25వేల నగదును సిరికి అందించారు.

కార్మిక హక్కుల సాధనకు కృషి


మాట్లాడుతున్న ధర్మపురి

గోదావరిఖని: సింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం ఐఎన్‌టీయూసీ అవిశ్రాంతంగా కృషి చేస్తోందని సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి పేర్కొన్నారు. సోమవారం జీడీకే–2 గనిలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. కార్మిక వర్గానికి ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ప్రభుత్వంతో మాట్లాడి నెరవేర్చేలా కృషి చేస్తామన్నారు. నాయకులు కచ్చకాయల సదానందం, పోషయ్య, గడ్డం కృష్ణ, పెంచాల తిరుపతి, గుండెటి శ్రీనివాస్, జగన్‌మోహన్, సాగర్, నాగరాజు, శ్రీనివాస్, సమ్మయ్య పాల్గొన్నారు.

కార్మిక సమస్యలపై సమరశీల పోరాటం


గనిపై ఆందోళన నిర్వహిస్తున్న నాయకులు

గోదావరిఖని: పెండింగ్‌లో ఉన్న సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలకు సిద్ధమైనట్లు సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్ స్పష్టం చేశారు. సోమవారం ఆర్జీ–1 ఏరియాలోని అన్ని గనులపై ఆందోళనలు నిర్వహించి వినతిపత్రాలు అందజేశారు. కార్మికుల అపరిష్కృత 13 డిమాండ్లపై పోరాటానికి సిద్ధమయ్యామన్నారు. నాయకులు ఎస్‌కేగౌస్, వంగల రాములు, సీహెచ్ వేణుగోపాల్‌రెడ్డి, పి.శ్రీనివాసరావు, పి.రాజేశ్వరచారి, ఎం.రాజేశ్వరరావు, శంకరన్న, ఈద వెంకటేశ్వర్లు, నంది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏరియా సెక్యూరిటీ అధికారిగా షబ్బీరుద్దీన్

రామగిరి: ఆర్జీ–3 ఏరియా సెక్యూరిటీ అధికారిగా అబ్దుల్ షబ్బీరుద్దీన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పని చేసిన లక్ష్మీనారాయణ బదిలీపై ఆర్జీ–1 వీటీసీకి వెళ్లగా.. ఆయన స్థానంలో అబ్దుల్ షబ్బీరుద్దీన్ సోమవారం బాధ్యతలు చేపట్టి ఆర్జీ–3 జీఎం ఎన్.సుధాకర్‌రావుకు రిపోర్ట్ చేశారు.

దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయండి

రామగిరి: ఈనెల 13న ఆర్జీ–1లో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో ఆర్జీ–3 కార్మికులకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి కృషి చేయాలని ఆర్జీ–3 జీఎం ఎన్.సుధాకర్‌రావు అన్నారు. సోమవారం ఆర్జీ–3 జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో గ్రీవెన్స్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మేనేజర్లు ఉదయ్ హరిజన్, కె.వి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణ నిలిపివేయాలి

రామగిరి: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణ నిలిపివేయాలని, శ్రావణ్‌పల్లి బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకు కేటాయించాలని సోమవారం ఓసీపీ–2 మేనేజర్ రామారావుకు సీఐటీయూ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు.


ముత్తారం: కేజీబీవీ విద్యాలయంలో..


మంథని: భక్తులకు దర్శనమిచ్చిన గోపీజన వల్లభుడు


పెద్దపల్లిరూరల్: గాయత్రి పాఠశాలలో..

గోకుల కృష్ణ.. గోపాల కృష్ణ..


గోదావరిఖనిటౌన్: వాసవ్య విద్యాలయంలో ఉట్టి కొడుతున్న చిన్నారులు

గోకుల కృష్ణ.. గోపాల కృష్ణ.. రారా కృష్ణయ్య.. రారా కృష్ణయ్య.. ముకుందా ముకుందా.. కృష్ణ ముకుందా ముకుందా లాంటి పాటలతో ఆ శ్రీకృష్ణున్ని కొలుస్తూ జిల్లాలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యాలయాలు, గ్రామ కూడళ్లలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని కేరింతలు కొడుతూ జరుపుకున్నారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో సందడి చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల్లో పూజలు చేశారు. అన్నదానం నిర్వహించారు. యువత ఉత్సాహంగా పాల్గొని ఉట్టి కొట్టారు. నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


కల్యాణ్‌శ్రీరాంపూర్‌లో..


జూలపల్లిలోని ఆలయంలో అన్నదానం


సుల్తానాబాద్‌లో..


కమాన్‌పూర్ ఆదిల్ కిడ్స్ పాఠశాలలో..


జ్యోతినగర్: విశ్వభారతిలో..


ధర్మారం: కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు


పాలకుర్తి: ప్రత్యేక పల్లకిలో శ్రీకృష్ణుడి శోభాయాత్ర


రామగిరి: కల్వచర్ల కృష్ణవేణి పాఠశాలలో..


ఓదెల: కొలనూర్‌లో..


యైటింక్లయిన్‌కాలనీ: నృత్యం చేస్తున్న శ్రీవాణి స్కూల్ విద్యార్థులు

మందుబాబులకు అడ్డాగా ప్రభుత్వాసుపత్రి



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి మందు బాబులకు అడ్డాగా మారింది. ఆసుపత్రి ఆవరణలోని మందులిచ్చే గది వెనక భాగంలోని రెండు గదుల రేకుల షెడ్డు నిర్మించి వదిలేశారు. ఆ గదుల్లోకి చేరి మందుబాబులు దర్జాగా మందు తాగి వెళ్తుండడంతో ఆ గదుల్లో ఖాళీ సీసాలు దర్శనమిస్తున్నాయి. ఆసుపత్రి సెక్యూరిటీ, వైద్యాధికారుల పర్యవేక్షణ లోపమే కారణమని పలువురు పేర్కొంటున్నారు. పోలీసులు రాత్రి సమయాల్లో ఆసుపత్రి ఆవరణలో జరిగే తతంగాలపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

– పెద్దపల్లిరూరల్

తబితా ఆశ్రమానికి ఆర్థిక సాయం



కోల్‌సిటీ: గోదావరిఖనికి చెందిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, సింగరేణి కార్మిక నాయకుడు మాదాసి బాణయ్య వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం ఆయన సతీమణి రాజమ్మ తబిత ఆశ్రమ నిర్వాహకులకు రూ.5వేలు ఆర్థిక సాయాన్ని అందించారు.

రేషన్ కార్డు లేని రైతులందరికీ రుణమాఫీ


కనగర్తిలో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఓదెల: రాష్ట్రంలో రేషన్ కార్డు లేని రైతులందరికీ రుణమాఫీ జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు అన్నారు. సోమవారం కనగర్తి గ్రామంలో రూ.5లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పొత్కపల్లి సింగిల్‌విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవిగౌడ్, మాజీ ఎంపీటీసీ చొప్పరి రాజన్న, మాజీ సర్పంచ్ పుప్పాల శంకర్, నాయకులు మహేందర్‌రెడ్డి, రమణరెడ్డి, కిశోర్ పాల్గొన్నారు.

సీతంపేటలో వైద్యశిబిరం

ముత్తారం: సీతంపేట గ్రామంలో సోమవారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమరేందర్‌రావు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 112 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు అందజేశారు. ఎంపీడీవో సురేశ్ మాట్లాడుతూ.. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలను కోరారు.

రమణయ్యకు కళారత్న అవార్డు

గోదావరిఖనిటౌన్: కళారవళి కల్చరల్ అసోసియేషన్ 24వ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రస్థాయి కళోత్సవాలను హుజూరాబాద్‌లోని శ్రీలక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. గోదావరిఖనికి చెందిన జానపద గాయకుడు, గోదావరి కళాసంఘాల సమాఖ్య అధ్యక్షుడు కనకం రమణయ్యను తెలంగాణ కళారత్న అవార్డుతో ఘనంగా సన్మానించారు.

విరాళం అందజేత

పెద్దపల్లిరూరల్: కేరళలోని వయనాడ్ ప్రాంత ప్రజలకు అండగా నిలిచేందుకు సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్దపల్లిలో సేకరించిన విరాళాలను పార్టీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు సోమవారం అందజేశారు. జిల్లాలోని కార్మికులు, ఉద్యోగుల నుంచి సేకరించిన రూ.53,683ను రాష్ట్ర బాధ్యులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్‌కు అందజేసినట్లు జిల్లా కార్యదర్శి ముత్యంరావు, నాయకులు భూపాల్, రాములు తెలిపారు.

సమస్యల వలయంలో ఇందిరమ్మకాలనీ

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్‌లోని రెండో డివిజన్ ఇందిరమ్మకాలనీ సమస్యల వలయంలో చిక్కుకుంది. ఎక్కువ మంది పేదలు నివసించే ప్రాంతంలో సమస్యలు కూడా పెరిగిపోయాయి. వాన పడితే చాలు.. కాలనీలోని అంతర్గత రోడ్లు పూర్తిగా బురదమయంగా మారుతున్నాయి. నివాస గృహాల మధ్య అంతర్గత రోడ్లు లేవు. రోడ్డు పక్కన సైడ్ కాలువలు నిర్మించకపోవడంతో మురుగు నీరు రోడ్డుపై నిలుస్తోంది.

సమస్యల తాండవం

పేదల నివాస గృహాల కోసం అప్పటి ప్రభుత్వం 2008వ సంవత్సరంలో మేడిపల్లి శివారులో భూమిని కేటాయించి 6,365 మందికి స్థలాలను మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు చేశారు. కొంతమంది లబ్ధిదారులకు సైతం మంజూరు చేశారు. ఈక్రమంలో ఇళ్లను నిర్మించుకొని నివాసముంటున్నారు. ఆనాటి నుంచి నేటి వరకు రెండో డివిజన్‌లోని ఇందిరమ్మకాలనీ సమస్యలకు నిలయంగా మారింది. ప్రజల మౌలిక వసతుల కల్పనపై అధికారులు, పాలకులు శ్రద్ధ చూపకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అంతర్గత రోడ్లు పూర్తిగా అధ్వానంగా ఉన్నాయి. మెయిన్ రోడ్డు కాస్త ఉన్నా.. ఇళ్ల మధ్య రోడ్డు లేకపోవడం, పక్కన కాలువలను నిర్మించకపోవడంతో ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీరు రోడ్డుపై నిలుస్తోంది. రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఇందిరమ్మకాలనీ ఫేస్–2లో అమృత్ పథకం 2017–20 నిధులతో నిర్మించిన పార్కు ఉపయోగంలో లేకపోవడంతో ముళ్లపొదలకు నిలయంగా మారింది. పార్కులో పెంచే మొక్కలు ఎండిపోయాయి. అక్కరకు రాని మొక్కలు పెరిగిపోతున్నాయి.


బురదమయంగా రోడ్డు


రోడ్డుపై మురుగు నీరు

మురుగు కాలువలు నిర్మించండి



ఇందిరమ్మకాలనీలో పార్కు పూర్తిస్థాయిలో నిర్మించకపోవడంతో ముళ్లపొదలు ఎక్కువగా ఉన్నాయి. సబ్ స్టేషన్‌కు వెళ్లే రోడ్డు పూర్తిగా మట్టితో నిండి ఉంది. రోడ్డు పక్కన కాలువలు లేకపోవడంతో మురుగు నీరు రోడ్డుపై పారుతోంది. దుర్వాసన వెదజల్లుతోంది. సైడ్ కాలువలు నిర్మించాలి. తాగునీటి వసతి కల్పించాలి.

– పసుల ప్రకాశ్, అన్నపూర్ణకాలనీ

రోడ్లు నిర్మించండి



ఇందిరమ్మకాలనీలో సౌకర్యాల్లేక చాలా ఇబ్బందులు పడుతున్నాం. రాత్రి సమయాల్లో కాలనీకి రావడానికి చాలా కష్టంగా ఉంది. రోడ్లు బాగా లేకపోవడంతో గుంతల్లో పడే పరిస్థితులున్నాయి.

– శ్రావణ్, ఇందిరమ్మకాలనీ





రామగుండం: పట్టణంలోని ప్రధాన డ్రైనేజీ పూడికతీతతోపాటు కాలనీలకు చేరుకునే అంతర్గత రహదారులకు ఇరువైపులా పిచ్చిమొక్కలు ఏపుగా పెరగడంతో ద్విచక్ర వాహనం వెళ్లే క్రమంలో పాదాచారులు నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వీటి నిర్వహణకు సరిపడా సిబ్బంది లేకపోవడంతో ప్రధాన డ్రైనేజీలో మురుగు ఎక్కడికక్కడే నిండిపోయి కాలనీల్లో అంతర్గత రహదారులకు ఇరువైపులా పిచ్చిమొక్కలు, ముళ్లపొదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

– మాడిశెట్టి రవీందర్, స్థానికుడు

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
నగర కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ సెల్ నం: 9849905878

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 94403 81258

రైల్వే సమాచారం

రామగుండం నుంచి ప్రతీ మంగళవారం బల్హార్షా, వరంగల్ ఇరువైపులా రాకపోకలు సాగించే వారాంతపు రైళ్లు

బల్హార్షా వైపు..
రైలు నం.12522 రప్తిసాగర్ ఎక్స్‌ప్రెస్ ఉదయం 10 గంటలకు
రైలు నం.12592 గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ ఉదయం 9.39 గంటలకు
రైలు నం.16093 చెన్నై ఎక్స్‌ప్రెస్ రాత్రి 6.58 గంటలకు
రైలు నం.16787 శ్రీవైష్ణోదేవి కాట్రా ఎక్స్‌ప్రెస్ రాత్రి 7.34 గంటలకు
రైలు నం.22352 పాటలీపుత్ర ఎక్స్‌ప్రెస్ ఉదయం 6.59 గంటలకు
రైలు నం.22683 లక్నో ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2.29 గంటలకు
రైలు నం.22648 కొచ్చువెళ్లి ఎక్స్‌ప్రెస్ ఉదయం 10 గంటలకు

వరంగల్ వైపు..
రైలు నం.12688 మధురై ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2.53 గంటలకు
రైలు నం.16094 చెన్నై ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 3.28 గంటలకు
రైలు నం.07648 సికింద్రాబాద్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2.42 గంటలకు
రైలు నం.22645 కొచ్చువెళ్లి ఎక్స్‌ప్రెస్ ఉదయం 10.30 గంటలకు
రైలు నం.20494 చండీఘర్ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2.53 గంటలకు

– రామగుండం

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో శ్రావణ మాసం సందర్భంగా సోమవారం భక్తుల సందడి నెలకొంది. సాయంత్రం 6 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	01	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	08	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	01	1,680
భీమేశ్వర గెస్టుహౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	02	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	04	560
నందీశ్వర సూట్స్	01	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	09	448
పార్వతీపురం స్పెషల్	03	672
పార్వతీపురం సాధారణ	02	336

– వేములవాడ

లోకల్ వాయిస్

నిరుపేదలకు పంచాలి



కాల్వశ్రీరాంపూర్: చెరువు శిఖం, నాలాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడ్డ వారి నుంచి కాపాడేందుకు సర్కారు తీసుకున్న నిర్ణయం సరైనదే. కాంగ్రెస్ సర్కార్ భావితరాల క్షేమానికి హైడ్రా కూల్చివేతల నిర్ణయం హర్షణీయం. ఆక్రమణదారులు పలుకుబడి ఉన్నవారైనా, ప్రజాప్రతినిధులైనా, సినీ ప్రముఖులైనా.. ఎవరైనా సరే కఠినంగా వ్యవహరించాలి. పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, కుంటలు, శిఖం భూములు, ప్రభుత్వ భూములు బడా నాయకులు ఆక్రమించుకున్నారు. పేదవాడికి నేటికీ నీడ కరువే. పార్టీలకతీతంగా ఆక్రమణ భూములు, అక్రమ కట్టడాలపై సీరియస్‌గా వ్యవహరించాలి. ఇప్పటికైనా ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంది. ఆక్రమిత భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమి లేని నిరుపేదలకు పంచాలి.

– అంబాల రాజేందర్, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు

రామాలయానికి వెండి కిరీటాల బహూకరణ



జూలపల్లి: కుమ్మరికుంట శ్రీకోదండ రామాలయంలోని శ్రీసీతారామలక్ష్మణ సమేత ఆంజనేయ విగ్రహాలకు సోమవారం దాతలు రూ.1,50,000 విలువైన వెండి కిరీటాలను బహూకరించారు. గ్రామానికి చెందిన దన్నమనేని రాణి, తిరుపతిరావు దంపతులు ఆలయంలోని విగ్రహాలకు అలంకరించేందుకు ప్రత్యేక పూజలు చేసి మొక్కు తీర్చుకున్నారు. ఆలయ పూజారి బండవరం శ్రీకాంత్, నాయకులు కుంట రాజేశ్వర్‌రెడ్డి, కామరాజు, ఎల్లాల స్వామిరెడ్డి, పబ్బతి రమణ, దిడ్డి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు

సుల్తానాబాద్: పట్టణంలోని శివాలయంలో చివరి శ్రావణ సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలను ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ దంపతులు నిర్వహించారు. రుద్రాభిషేకంతోపాటు క్షీరాభిషేకం చేశారు. హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను పూజారి మహేశ్ అందజేశారు.

చలో ఢిల్లీ విజయవంతం చేయాలి

సుల్తానాబాద్: సెప్టెంబర్ 27న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్‌ఎస్‌ఎంబీఎం మహాసేన జిల్లా అధ్యక్షుడు బాబు కోరారు. మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరించారు.

రేపు ఎస్‌జీఎఫ్ క్రీడాపోటీలు

సుల్తానాబాద్: ఈనెల 28న ఎస్‌జీఎఫ్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి సురేందర్, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ప్రణయ్ తెలిపారు. ఎమ్మార్సీలో వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 28న ఎస్‌జీఎఫ్ పోటీలు సెయింట్ మేరీ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14 సంవత్సరాల్లోపు బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు, 14–17 సంవత్సరాల్లోపు బాలురకు ఈనెల 29న ఉంటాయన్నారు. 30న అథ్లెటిక్ పోటీలు 100, 200, 400, 800 మీటర్లు, లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో నిర్వహిస్తామని అన్నారు.